RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 266 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 21-4-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక : 266 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 21-4-2026 | పేజీలు : 8 | రూ: 2/-

# చంద్రబాబు 76వ పుట్టినరోజు

## అన్న క్యాంటీన్లలో ఉచిత భోజనం, వెల్లువెత్తిన శుభాకాంక్షలు



- సీఎం పుట్టినరోజు సందర్భంగా
- అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం
- విరాళాన్ని అందించిన సీఎం సతీమణి నారా భువనేశ్వరి
- రాష్ట్రంలోని 269 అన్న క్యాంటీన్లలో
- నేడు ఉచిత భోజన సేవలు
- సీఎంకు వెల్లువెత్తిన రాజకీయ,
- సినీ ప్రముఖుల శుభాకాంక్షలు

**విజయవాడ,సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన 76వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్లలో నేడు ఉచితంగా భోజనాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన రూ.76 లక్షల విరాళాన్ని సీఎం సతీమణి నారా భువనేశ్వరి వ్యక్తిగతంగా అందించిన సంగతి తెలిసిందే. ఈ రోజు సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి విజయవాడలోని పటమట అన్న క్యాంటీన్‌లో అల్పాహారం చేయనున్నారు. సీఎం జన్మదినం సందర్భంగా ఆయనకు రాజకీయ, సినీ రంగాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, పలు పార్టీల నాయకులు, టీడీపీ కార్యకర్తలు చంద్రబాబుకు బర్త్‌డే విషెస్ తెలిపారు. ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, నటుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా సోషల్ మీడియా వేదికగా చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని పలువురు ఆకాంక్షించారు.

**పుట్టినరోజున సతీసమేతంగా అన్న క్యాంటీన్‌లో చంద్రబాబు వడ్డన...**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన 76వ పుట్టినరోజును పేదల మధ్య నిరాడంబరంగా జరుపుకొన్నారు. విజయవాడలోని పటమట అన్న క్యాంటీన్‌ను అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి సందర్శించి, అల్పాహారం కోసం వచ్చిన వారికి స్వయంగా వడ్డించారు. అనంతరం అక్కడి ప్రజలతో కలిసి వారు కూడా అల్పాహారం స్వీకరించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడ కూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలపై కడుపుమంటతోనే అన్న క్యాంటీన్లను దుర్మార్గంగా మూసివేసిందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. అన్నం పెట్టేవారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయడం వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయని, మరో 5 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. కేవలం రూ.5కే నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తుండటంతో పేదలు, కార్మికులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని

తరువాయి 2లో..




**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**


అమెరికా–ఇజ్రాయెల్ దాడుల్లో గాయపడిన ఇరాన్ సుప్రీంలీడర్ మొజ్తాబా ఖమేనీ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో దేశ నాయకత్వ బాధ్యతలు ఐఆర్‌జీసీ లోని అతివాదుల చేతుల్లోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ సైన్యాన్ని, దౌత్యపరమైన నిర్ణయాలను వారే నియంత్రిస్తున్నారని అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఐఆర్‌జీసీ మేజర్ జనరల్ అహ్మద్ వహిద్, అతడి సన్నిహితులు కీలక పదవులను నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో మితవాద నేతలు పాలన నుంచి పక్కకు జరిగారని రాసుకొచ్చింది. హర్మూజ్‌ను

తరువాయి 2లో..

## నాన్నకు మంత్రి లోకేశ్ బర్త్‌డే విషెస్..

## మీ నుంచి నేర్చుకోవడం నా అదృష్టం అంటూ భావోద్వేగ పోస్ట్

- ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్
- ఆయన్ని 'నాన్న' అని పిలవడం నా అదృష్టం అంటూ 'ఎక్స్'లో పోస్ట్
- ప్రజాసేవ పట్ల చంద్రబాబు అభిరుచి ఏటేటా బలపడుతోందన్న లోకేశ్
- ఆయన ఆలోచనా స్పష్టత, నిబద్ధత తనకు మార్గనిర్దేశం చేస్తాయని వెల్లడి



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నేడు తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాజకీయ, సినీ, ఇతర రంగాల ప్రముఖుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఆయన కుమారుడు, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తన తండ్రికి ఎక్స్ వేదికగా ప్రత్యేకంగా, భావోద్వేగభరితంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు. స్ఫూర్తిదాయకమైన నాయకుడైన ఆయన్ని 'నాన్న' అని పిలిచే

తరువాయి 2లో..

## ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం: ప్రధాని మోదీ

- *మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు*
- *ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు*
- *ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం*

తరువాయి 2లో..




## డీఎంకే పాలనలో ప్రజల మధ్య

# విద్వేషాలు రగిల్చారు

- కోయంబత్తూరులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు
- కోయంబత్తూరులో స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సమావేశం
- డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిపై విమర్శల వర్షం
- డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శలు
- ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు

తరువాయి 2లో..



## CHANGE OF NAME

I,KURACHA JAGADHESWARA RAO AS SHIVA ALIAS KURACHA JAGADEESWARA RAO,S/o RAJU NAIDU KURACHA , R/o D.NO 2-40/5-4,1st WARD,NEAR MARIDAMMA TEMPLE,NARSIPATNAM, VISAKHA-PATNAM DISTRICT, ANDHRAPRADESH – 531116, hereby declare that my name has been recorded as KURACHA JAGADEESWARA RAO in my PNB MetLife India Insurance Policy No.20021490, and as KURACHA JAGADESHWARA RAO AS SHIVA in my Aadhaar Card No. 9140 1762 5205. I further declare that KURACHA JAGADHESWARA RAO AS SHIVA and KURACHA JAGADEESWARA RAO refer to one and the same person—myself only. Henceforth, I shall be known as KURACHA JAGADHESWARA RAO AS SHIVA ALIAS KURACHA JAGADEESWARA RAO for all purposes.

# సింహాచలంలో చందనోత్సవం..

- అప్పన్న నిజరూప దర్శనానికి పోటెత్తిన భక్తులు
- సంవత్సరానికి ఒకసారి నిజరూపంలో దర్శనమిస్తున్న అప్పన్న
- ప్రభుత్వం తరఫున స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన హోంమంత్రి అనిత
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- స్వామివారిని దర్శించుకున్న పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు



**సింహాచలం, సిటిజన్ టైమ్స్**

సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక చందనోత్సవం సోమవారం అంగరంగవైభవంగా ప్రారంభమైంది. ఏడాదికి ఒక్కసారి మాత్రమే లభించే అప్పన్న నిజరూప దర్శనం కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో సింహగిరికి తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు, క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం తెల్లవారుజామున ఆలయ అనువంశిక ధర్మకర్త పి. అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులు స్వామివారిని తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం తరఫున హోంమంత్రి వంగలపూడి


తరువాయి 2లో..


## ఎడిటోరియల్

### మహానాడు కేరాఫ్ శ్రీకాకుళం.. రీజనేంటి.. ?

టీడీపీకి అత్యంత కీలకమైన మహానాడును ఈ ఏడాది ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళంలో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే.. దీనిపై అధికారికంగా ప్రకటన రావలసి ఉంది. ఇక, శ్రీకాకుళంలో ఇప్పటికే దీనిపై ఏర్పాట్లు కూడా ముమ్మరం చేస్తున్నారు. ఈ దఫా 3-5 లక్షల మంది వరకు కార్యకర్తలు వస్తారన్న అంచనాలు వున్నాయి. దీంతో ఆ రేంజ్‌లోనే ఏర్పాట్లను కూడా ముమ్మరం చేస్తున్నారు. శ్రీకాకుళంలో మహానాడును నిర్వహించేందుకు మూడు కారణాలు కనిపిస్తున్నాయి. ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరగడం: ఇతర జిల్లాలలతో పోల్చుకుంటే.. ఉత్తరాంధ్రలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా మహిళా ఓటర్ల సంక్య ఎక్కువగా ఉంది. దీంతో ఇక్కడ మరింత బలపడేందుకు అవకాశం ఉంటుందని పార్టీ అంచనా వేసింది. యువతకు ప్రాధాన్యం: ఉత్తరాంధ్రలో జనాభా లెక్కల ప్రకారం.. యువ త ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వీరిని ఆకర్షించేందుకు టీడీపీ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే ఇక్కడ మహానాడుకు సిద్ధమైంది. అదేస మయంలో ఏటా ప్రాంతాలను కూడా మారుస్తున్న క్రమంలో గతంలో రాయల సీమలో నిర్వహించారు. ఈ దఫా ఉత్తరాంధ్రకు ప్రాధాన్యం ఇచ్చారు. 2027లో మళ్లీ గుంటూరులోను, 2028లో సీమలోనూ నిర్వహించేలా ప్లాన్ చేసినట్టు సమాచారం. అభివృద్ధి: అభివృద్ధి పరంగా ఉత్తరాంధ్రకు ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రాధాన్యం దక్కింది. భోగాపురం విమానాశ్రయంతోపాటు.. శ్రీకాకుళంలోని ఉద్దానంలో కిడ్నీ వైద్య శాలల ఏర్పాటు.. విశాఖలో ఐటీ సహా.. డేటా కేంద్రాలు.. వంటివి విరివిగా వస్తున్నాయి. ఈ అభివృద్ధిని చాటి చెప్పేందుకు కూడా మహానాడును వేదికగా చేసుకునేందుకు టీడీపీ ప్రయత్నిస్తోంది. ఈ మూడు కారణాలతోనే శ్రీకాకుళంలో మహానాడుకు ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది.

### సీఎం చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని మంత్రి సుభాష్ మృత్యుంజయ హోమం,ప్రత్యేక పూజలు





**కాజులూరు సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించారు.కాజులూరు మండలంలోని పలు దేవాలయాల్లో జరిగిన అమ్మ వార్ల జాతరలో పాల్గొని సీఎం ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంజేరు లోని గంటాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆర్యవటం గ్రామంలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగిన చందనోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాయకులపాలెంలోని అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.మంత్రి సుభాష్ తో పాటు జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎంకే పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారు

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. వారి తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీఏ అభ్యర్థుల తరఫున అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు.

**మహిళలు, దక్షిణాదికి తీరని ద్రోహం**

ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్టం తీసుకువస్తే.. డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ వంటి పార్టీలు దానిని వ్యతిరేకించాయని చంద్రబాబు మండిపడ్డారు. అదేవిధంగా, కేంద్రం ప్రతిపాదించిన డిలిమిటేషన్ బిల్లుతో దక్షిణ భారతదేశానికి సీట్లు పెరగవని అపోహ సృష్టించారని, వాస్తవానికి ఈ బిల్లుతో కనీసం 50 శాతం మేర సీట్లు పెరిగి దక్షిణాదికి మేలు జరిగేదని వివరించారు.

"గడచిన 30 ఏళ్లుగా మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. గతంలో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు ఈ బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ అడ్డుకుంది. ఇప్పుడు మోదీ ప్రభుత్వం తెస్తే ఇండి కూటమి పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు అదనంగా సీట్లు పెంచే ప్రయత్నాన్ని వ్యతిరేకించడం ద్వారా మహిళా సాధికారతను నిలిపేశారు. దీనిపై ఆ పార్టీలు మహిళలకు సమాధానం చెప్పాలి" అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

**డీఎంకే పాలనలో తమిళనాడు విధ్వంసం**

గతంలో తమిళనాడు బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉండేదని, కానీ డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని చంద్రబాబు విమర్శించారు. "గడచిన ఐదేళ్లుగా చెన్నై అభివృద్ధి ఆగిపోయింది. తమిళనాడుకు అప్పులు పెరిగాయి, యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు, నేరాల రేటు పెరిగిపోయింది. డీఎంకే పాలనలో తమిళ ప్రజల మధ్య విబేధాలు, విద్వేషాలను రగిల్చారు. కేంద్రం లక్షల కోట్ల రూపాయలు అందిస్తున్నా, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో డీఎంకే విఫలమైంది" అని ఆరోపించారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని ఆయన పేర్కొన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే అభివృద్ధి పరుగులు పెడుతోందని చంద్రబాబు ఉదహరించారు. "మేం ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు రాష్ట్రాన్ని ఓ పార్టీ విధ్వంసం చేసింది. 2024లో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక, కేవలం 22 నెలల్లోనే అభివృద్ధిని పట్టాలెక్కించాం. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్, క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ వంటివి కేంద్ర ప్రభుత్వ చేయూతతోనే సాధించగలుగుతున్నాం. సంస్కరణలతో ముందుకు వెళ్తేనే భవిష్యత్తు ఉంటుంది" అని స్పష్టం చేశారు.

**తెలుగు గంగ నుంచి గోదావరి-కావేరి దాకా**

తమిళనాడుతో తెలుగు వారికి ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకి నీరిచ్చామని, ఇప్పుడు నదుల అనుసంధానం ద్వారా గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవచ్చని భరోసా ఇచ్చారు. "గంగ-కావేరి నదుల అనుసంధానం జరగాలి. ప్రధాని మోదీ ఆ దిశగా కృషి చేస్తున్నారు. గోదావరి-కావేరి నదులు అనుసంధానమైతే తమిళనాడు నీటి కష్టాలు తీరుతాయి. దేశానికి నీటి భద్రత వస్తే అదే శ్రీరామరక్ష" అని అన్నారు. ఎన్టీఆర్-ఎంజీఆర్ మధ్య ఉన్న స్నేహాన్ని, తన వివాహం చెన్నైలోనే జరగడాన్ని కూడా చంద్రబాబు ప్రస్తావించారు.

**ద్రవిడ సంస్కృతి.. తమిళ సోదరుల స్ఫూర్తి**

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలది ద్రవిడ సంస్కృతేనని చంద్రబాబు అన్నారు. అత్యంత ప్రాచీన భాష అయిన తమిళాన్ని, తమ తల్లి భాషను తమిళులు ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరని కొనియాడారు. "క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వమే తమిళ సోదరుల విజయ రహస్యం. సుబ్రమణ్య భారతి, కణ్ణగి, తిరువళ్లవర్ లాంటి ఎందరో మహానుభావులు ఈ గడ్డ నుంచే వచ్చారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటానికే కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని తెలిపారు. జయలలిత స్థాపించిన ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు బీజేపీ చీఫ్ నయనార్ నాగేంద్రన్, కోయంబత్తూరు నార్త్ అభ్యర్థి వానతి శ్రీనివాసన్, సౌత్ అభ్యర్థి అమ్మన్ కే. అర్జున్ సహా పలువురు ఎన్డీఏ అభ్యర్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు 76వ పుట్టినరోజు

అన్నారు. అన్న క్యాంటీన్లను కేవలం ప్రభుత్వ పథకంగా కాకుండా, ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అన్నదానంలో భాగస్వాములు కావాలని, ఇందుకు శక్తిమేర విరాళాలు ఇవ్వవచ్చని కోరారు. ఈ స్ఫూర్తికి తన అర్ధాంగి నారా భువనేశ్వరి నాంది పలికారని, తన పుట్టినరోజు కానుకగా రాష్ట్రంలోని అన్ని క్యాంటీన్ల ఒకరోజు నిర్వహణ ఖర్చు కింద రూ.76 లక్షలు విరాళంగా అందించారని తెలిపారు. ఆమెను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. క్యాంటీన్‌కు వచ్చిన ఆటో డ్రైవర్లు, కార్మికులతో మాట్లాడిన సీఎం.. భోజనం నాణ్యత, ఇతర ప్రభుత్వ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.

**అన్నదానంలో భాగస్వాములు కండి..**
**స్ఫూర్తిగా నిలిచిన భువనేశ్వరి: చంద్రబాబు**

సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం విజయవాడ పటమటలోని అన్న క్యాంటీన్‌లో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా అక్కడి ఆహార నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పేదలు గౌరవంగా, కడుపునిండా భోజనం చేసేందుకే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, కేవలం రూ.5లకే నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు పనిచేస్తుండగా, ఇటీవల 62 కొత్త క్యాంటీన్లను ప్రారంభించామని, మరో 5 సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇస్కాన్ ఫౌండేషన్ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. బయట భోజనానికి రూ.100 ఖర్చయ్యే చోట, పేదలు, ఆటో డ్రైవర్లు, కార్మికులు రూ.5కే ఇక్కడ భోజనం చేస్తున్నారని అన్నారు. అన్నదానం ఎంతో పవిత్రమైందని, ఈ మహాయజ్ఞంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తన పుట్టినరోజు సందర్భంగా శ్రీమతి భువనేశ్వరి రూ.76 లక్షలు విరాళంగా ఇచ్చి స్ఫూర్తిగా నిలిచారని, ఆమెను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఇది ప్రజా ఉద్యమంలా మారాలని, ఎవరినీ బలవంతం చేయడం లేదని, తోచిన విధంగా విరాళాలు అందించి పేదల ఆకలి తీర్చడంలో పాలుపంచుకోవాలని కోరారు. గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేయడాన్ని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. పేదలు కడుపునిండా అన్నం తింటే ఓర్వలేని వారు రాష్ట్రాన్ని పాలించారని, భోజనం పెడతామన్న వారిపై తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. "అన్నపూర్ణ"గా పేరున్న ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. క్యాంటీన్లలో పేదల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు.

# భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 28




భారత రాజ్యాంగం దేశంలో లౌకికతను కాపాడుతూ ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను హామీ ఇస్తుంది. ఈ క్రమంలో ఆర్టికల్ 25 నుండి 28 వరకు మత స్వేచ్ఛకు సంబంధించిన కీలక నిబంధనలు ఉన్నాయి. వాటిలో ఆర్టికల్ 28 విద్యా సంస్థలలో మతపరమైన బోధన, ఆరాధన మరియు వాటిలో పాల్గొనడంపై స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 28 ప్రకారం, పూర్తిగా రాష్ట్ర నిధులతో నడిచే విద్యా సంస్థలలో మతపరమైన బోధన పూర్తిగా నిషేధించబడింది. ఈ నిబంధన ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థ లౌకిక స్వభావాన్ని కాపాడటమే కాకుండా, విద్యార్థులపై ఏ మత ప్రభావం బలవంతంగా రాకుండా నిరోధిస్తుంది. దేశంలోని మత వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్ని మతాల పట్ల సమాన గౌరవం ఉండేలా ఈ నిబంధన సహాయపడుతుంది. అయితే, ప్రభుత్వ సహాయం పొందే కానీ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో లేని విద్యా సంస్థలలో మతపరమైన బోధనకు అనుమతి ఉంది. అయితే ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే---ఏ విద్యార్థినీ బలవంతంగా మత బోధన లేదా మతపరమైన ఆరాధనలో పాల్గొనమని ఒత్తిడి చేయరాదు. విద్యార్థి లేదా అతని తల్లిదండ్రులు/సంరక్షకుల సమ్మతి లేకుండా అలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం తప్పనిసరి చేయడం రాజ్యాంగ విరుద్ధం. మతపరమైన సంస్థలు నిర్వహించే విద్యా సంస్థలలో, ఆ సంస్థకు సంబంధించిన మత బోధన ఇవ్వవచ్చు. అయినప్పటికీ, విద్యార్థుల వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యార్థి తన ఇష్టానుసారం మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనాలా వద్దా అనే నిర్ణయం తీసుకునే హక్కు కలిగి ఉంటాడు. న్యాయపరంగా కూడా ఈ అంశంపై సుప్రీంకోర్టు స్పష్టతనిచ్చింది.

**కేసులో ఉదాహరణ:**

ముఖ్యంగా డిఎవి కాలేజ్, పంజాబ్ ప్రభుత్వ కేసులో, మతపరమైన బోధనపై ఉన్న నిబంధనలు రాజ్యాంగబద్ధమేనని, అలాగే విద్యా సంస్థల స్వతంత్రత మరియు వ్యక్తుల మత స్వేచ్ఛ మధ్య సమతౌల్యం అవసరమని కోర్టు పేర్కొంది. మొత్తంగా చూస్తే, ఆర్టికల్ 28 విద్యా వ్యవస్థలో లౌకికతను కాపాడుతూ, విద్యార్థుల మత స్వేచ్ఛను రక్షించే కీలక నిబంధనగా నిలుస్తోంది. ఇది ప్రభుత్వ విద్యా సంస్థలను మత ప్రభావం నుండి దూరంగా ఉంచడమే కాకుండా, ప్రతి వ్యక్తికి తన విశ్వాసాన్ని అనుసరించే స్వేచ్ఛను కల్పించే రాజ్యాంగపు ముఖ్యమైన భాగంగా భావించబడుతోంది.

జె. కనక దుర్గ లక్ష్మీ
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR)
ఉత్తరాంధ్ర ఇంచార్జి.

## మొదటి పేజీ తరువాయి

### కరడుగట్టిన ఐఆర్‌జీసీ నాయకుల చేతుల్లోకి ఇరాన్..?

అమెరికా దిగ్బంధించిన నేపథ్యంలో వారాంతంలో ఈ మార్పు జరిగిందని తెలుస్తోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వంటి మితవాదులను పక్కనపెట్టిన సూచనలు కనిపిస్తున్నాయని ఆ కథనం పేర్కొంది. శాంతిచర్చల వేళ హర్మూజ్‌ను తెరిచేందుకు అరాగ్చీ అంగీకరించారు. అయితే ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనాన్ని ఎదుర్కోవడానికి హర్మూజ్‌ను మూసే ఉంచాలని ఐఆర్‌జీసీ భావిస్తోందని వాషింగ్టన్‌లోని ఇనిస్టిట్యూట్ ఫర్ ద స్టడీ ఆఫ్ వార్ అంచనాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు అహ్మద్ వహిద్‌కు సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మహమ్మద్ బఘేర్ నుంచి మద్దతు లభించిందని, అది ఆయన అధికారాన్ని సుస్థిరం చేసిందని తెలుస్తోంది.

### ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం: ప్రధాని మోదీ

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, ఎంటర్‌టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

### సింహాచలంలో చందనోత్సవం..

అనిత స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ నేత పీవీఎన్ మాధవ్ తదితర ప్రముఖులు, ఉన్నతాధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో వారిని నియంత్రించేందుకు హోంమంత్రి అనిత స్వయంగా రంగంలోకి దిగి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం, జిల్లా అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. భక్తుల కోసం తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. రాత్రి వరకు నిజరూప దర్శనం కొనసాగి, ఆ తర్వాత స్వామివారికి మళ్లీ చందనపు పూత వేయనున్నారు.

### నాన్నకు మంత్రి లోకేశ్ బర్త్‌డే విషెస్.. మీ నుంచి నేర్చుకోవడం నా అదృష్టం అంటూ భావోద్వేగ పోస్ట్

అదృష్టం నాకు దక్కింది" అని లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. "సంవత్సరాలు గడిచేకొద్దీ ప్రజాసేవ పట్ల మీ అభిరుచి మరింత బలపడుతోంది. మీ అనుభవం, వివేకం.. పునరుత్తేజంతో కూడిన శక్తితో మిమ్మల్ని ముందుండి నడిపిస్తున్నాయి" అంటూ తండ్రి నాయకత్వ పటిమను ప్రశంసించారు. "ప్రతిరోజూ మీ నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మీ ఆలోచనా స్పష్టత, పట్టుదల, ప్రజల పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధత నాకు నిరంతరం మార్గనిర్దేశం చేస్తాయి. మీకు సంపూర్ణ ఆరోగ్యం, శక్తి కలగాలని, మరెన్నో ఏళ్లు స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ తన పోస్టులో ఆకాంక్షించారు.

**మావయ్య గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు: నారా బ్రాహ్మణి**

కోడలు నారా బ్రాహ్మణి కూడా చంద్రబాబుకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. చంద్రబాబుకు సంతోషం, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ ఎక్స్ వేదికగా ఆమె పోస్ట్ చేశారు. "మావయ్య గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు! ప్రజా సేవ పట్ల మీకున్న అభిరుచిని, ఆంధ్రప్రదేశ్ పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధతను చూస్తుంటే మా హృదయాలు గర్వంతో నిండిపోతున్నాయి. మా కుటుంబానికి నిరంతరం ప్రోత్సాహాన్ని, మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నందుకు మీకు ధన్యవాదాలు. మీ అద్భుతమైన నాయకత్వ ప్రయాణాన్ని కొనసాగించడానికి మీకు సంతోషం, మంచి ఆరోగ్యం, అంతులేని శక్తి కలగాలని కోరుకుంటున్నాను"అని బ్రాహ్మణి ట్వీట్ చేశారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్ఓ



**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ : 20**

అనకాపల్లి జిల్లా చోడవరం పరిధిలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్‌లో బుచ్చయ్యపేట మండలం పి.భీమవరం గ్రామానికి చెందిన వీఆర్వో శంకర్రావు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. భూమికి సంబంధించిన రికార్డులు సరిచేయడం మరియు పట్టాదారు పాస్‌బుక్ సమస్య పరిష్కరించేందుకు ఒక రైతు నుండి లక్ష యాభై వేలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ విషయంపై బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారు ముందస్తు ప్రణాళికతో ట్రాప్ ఏర్పాటు చేశారు. నిర్ణయించిన ప్రకారం రైతు వద్ద నుండి డబ్బు స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి శంకర్రావును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి లంచం నగదు స్వాధీనం చేసుకుని, రసాయన పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా తేలినట్లు అధికారులు తెలిపారు. అనంతరం శంకర్రావుపై కేసు నమోదు చేసి, విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా చర్చనీయాంశమై, ప్రభుత్వ సేవల్లో అవినీతి పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని సంప్రదించాలని అధికారులు ప్రజలకు సూచించారు.

# 87 వ వార్డులో ఘనంగా సీఎం బర్త్‌డే వేడుకలు



**గాజువాక, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :20**

నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలోని వడ్లపూడి ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బొండా జగన్నాథం (జగన్) ముందుగా ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “చంద్రబాబు నాయుడు గారు దూరదృష్టి గల నాయకుడు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకత్వం ఆయనది. ఆయన జన్మదినాన్ని రాష్ట్రవ్యాప్తంగా పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్ కోసం రూ.76 లక్షలు విరాళంగా అందించి పేదలకు ఉచిత భోజనం అందించడం ప్రశంసనీయమైన విషయం” అని పేర్కొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి సేవా కార్యక్రమాల భాగంగా ప్రజలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డ్ సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, డివి అప్పారావు, ప్రగడ దానయ్య, ఆనంద్ కుమార్, బొడ్డ సన్యాసి, కడుపుట్ల శ్రీను, భాగ్యలక్ష్మి, పోతల కృష్ణ, ఆదినారాయణ, వెంకట్రావు తదితరులు, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహగిరి అప్పన్న నిజరూప దర్శనంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



**సింహాచలం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :20**

సింహగిరి పర్వతంపై కొలువైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవం సందర్భంగా ఈరోజు భక్తులు పవిత్రమైన నిజరూప దర్శన భాగ్యాన్ని పొందారు. ఈ దివ్య సందర్భంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ తన సతీమణి పద్మజ తో కలిసి ప్రోటోకాల్ సమయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, “స్వామివారి సేవలో పాల్గొనడం అనేది అత్యంత పవిత్రమైన అనుభూతి. చందనోత్సవం రోజున స్వామివారి నిజరూప దర్శనం లభించడం అనేది ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావించాలి” అని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన దేవస్థాన అధికారులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. అలాగే గతంలో చోటుచేసుకున్న చిన్నపాటి సమస్యలు పునరావృతం కాకుండా ఈసారి మరింత సమర్థవంతంగా పర్యవేక్షణ చేపట్టిన అధికారులు, కూటమి శ్రేణులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. భక్తుల సౌకర్యం కోసం తీసుకున్న చర్యలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. చందనోత్సవం సందర్భంగా సింహగిరి పరిసరాలు భక్తుల జయజయధ్వానాలతో మారుమోగగా, స్వామివారి నిజరూప దర్శనం కోసం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

## 7 రోజుల్లోపు బాధితులకు న్యాయం చేయాలి: అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు ఆదేశం

**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :20**

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 ఫిర్యాదులు అందగా, వాటిలో భూ తగాదాలు, ఆస్తి వివాదాలు వంటి సివిల్ సమస్యలు, భార్యాభర్తల మధ్య కలహాలు, వేధింపులు వంటి కుటుంబ సమస్యలు, మోసపూరిత వ్యవహారాలు, ఆర్థిక నేరాలు మరియు ఇతర శాఖలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం అదనపు ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి కీలక సూచనలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై 7 రోజుల్లోపు సమగ్ర విచారణ పూర్తి చేసి, ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బాధితులకు కేసు పురోగతిపై నిరంతరం సమాచారం అందించడంతో పాటు విచారణ అనంతరం



తీసుకున్న చర్యలపై నివేదికను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రజా సమస్యల



పరిష్కారంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పై బి. శ్రీనివాసరావు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం అభివృద్ధి పాలనపై ప్రతాప్ రుద్ర ప్రశంసలు





**ఆరిలోవ, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 20**

నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని విశాఖలోని పాత ఆరిలోవ ప్రాంతంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. 11వ వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు, ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, కాకి గంగరాజు ఆధ్వర్యంలో దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద మరియు ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెలగపూడి ప్రతాప్ రుద్ర మాట్లాడుతూ, “ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దూరదృష్టి గల నాయకుడు. ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆయన ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. రాష్ట్రాన్ని దేశంలో ముందంజలో నిలపాలన్న లక్ష్యంతో సీఎం కృషి చేస్తున్నారు” అని తెలిపారు. అనంతరం ఆయన కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. వార్డు నాయకులు, కార్యకర్తలు సీఎం నాయకత్వాన్ని కొనియాడుతూ ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డు నాయకులు ఎస్.కె. కలిశా, లింగం సత్యనారాయణ, పేపర్ నాయుడు, బర్రి సూర్యనారాయణ, బోయ శ్రీను, సి.హెచ్. ఆదినారాయణ రాజు, కడుపుట్ల చిన్నారావు, గాడి సత్యం, మద్దిల రాజేష్, రంగాల మంగరాజు, పచ్చిపాల శ్రీను, ప్రేమ్ కుమార్, కిషోర్, కొల్లి ఎర్రాజీరావు, నమ్మి గణేష్, గొలగాని రాంబాబు, ప్రకాష్ నాయుడు, పిట్ట దేవుడు, లోడగల రమణతో పాటు మహిళా నాయకురాళ్లు రేఖా జ్యోతి, మజ్జి లక్ష్మి, చందక లలిత, కోడూరి జ్యోతిర్మయి, సీత, ఎస్.కె. బేగం పాల్గొన్నారు.

# ‘రెన్యూ’ పారిశ్రామిక ప్రాజెక్టుకు భూమిపూజ...

## ఈ నెల 23న ముఖ్యమంత్రి రాక





**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :20**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని భారీ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం అనకాపల్లి జిల్లా, ఎలమంచిలి నియోజకవర్గం, రాంబిల్లి మండలంలో రెన్యూ సంస్థ ఏర్పాటు చేయనున్న పరిశ్రమకు ఈ నెల 23న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, ఎమ్మెల్యే సుందరాపు విజయకుమార్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ, ఈ నెల 23 గురువారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రాంబిల్లి చేరుకుంటారని తెలిపారు. సుమారు 20,000 మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, ఆహారం, రవాణా వంటి సౌకర్యాలు సమర్థంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో రాష్ట్రం విడిచి వెళ్లిన సంస్థలను తిరిగి రప్పించడంతో పాటు, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఐటీ, పరిశ్రమల శాఖ లక్ష్యంగా పెట్టుకున్న 20 లక్షల ఉద్యోగాల సృష్టిలో ఇటువంటి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రాంబిల్లి సెజ్‌లో నిర్వహించనున్న రెన్యూ ఫోటోవోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భారీగా ప్రజలు హాజరవుతారని భావించి తగిన పార్కింగ్, భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. సభా వేదిక, సాంస్కృతిక వేదిక, వీఐపీ, వీవీఐపీ గ్యాలరీలు, డెకరేషన్ తదితర ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని చెప్పారు. ప్రజలకు తాగునీరు, పారిశుధ్యం, పబ్లిక్ టాయిలెట్లు, చెత్త సేకరణ వాహనాలు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాల్లో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయడం, రవాణా సౌకర్యాలు కల్పించడం, సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయడం వంటి అంశాలను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

నిత్య కృషివలుడు, అలుపెరగని పోరాట యోధుడు, ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి, సంపద సృష్టికర్త, తెలుగు ప్రజల నమ్మకం, జనం మెచ్చిన నాయకుడు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు అమలాపురం పట్టణం, గండవీధి లో డాక్టర్. మెట్ల సత్యనారాయణరావు కాపు కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడులి...రాష్ట్ర నాయకులు నియోజకవర్గం లో పట్టణ, మండల




నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాడేరులో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

## అన్నదాన సేవ కోసం 76 వేలు విరాళం అందజేత





**పాడేరు, సిటిజన్ టైమ్స్,ఏప్రియల్ : 20**

పాడేరు నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అన్న క్యాంటీన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, శాసన మండలి సభ్యురాలు కావలి గ్రీష్మ, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి సంయుక్తంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పంచి చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీల తరఫున ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేదలకు ఉచిత అన్నదాన సేవల కోసం అన్న క్యాంటీన్‌కు రూ.76,000 విరాళంగా అందజేశారు. చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని సూచించేలా ఈ విరాళాన్ని అందజేసినట్లు నేతలు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులపై వెంటనే చర్యలు: ఎస్పీ మహేశ్వర రెడ్డి





**శ్రీకాకుళం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :20**

జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం లో ఆయన జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన 60 మంది ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ఫిర్యాదులపై చట్టపరంగా సమగ్ర విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, ప్రతి ఫిర్యాదుపై వేగంగా చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం అందేలా చూడాలని సూచించారు. అలాగే తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికను జిల్లా పోలీస్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, మోసపూరిత వ్యవహారాలు, ఆస్తి తగాదాలు, కొట్లాటలు తదితర అంశాలపై మొత్తం 60 ఫిర్యాదులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు.

# అవిశ్రాంత పోరాట యోధుడు, నిరంతర శ్రామికుడు, నిత్య విద్యార్థి నారా చంద్రబాబు నాయుడు...

### ఆయన కృషి, పట్టుదల మనందరం ఆదర్శంగా తీసుకోవాలి...

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే బండారు...

### కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే...





**కొత్తపేట సిటిజన్ టై మ్స్ ఏప్రిల్ 20**

రాష్ట్ర అభివృద్ధి కోసమే నిరంతరం తపించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవిశ్రాంత కృషి, పట్టుదలను మనందరం ఆదర్శంగా తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొత్తపేటలో ఉదయం అన్నా క్యాంటీన్లో పేదవారికి అల్పాహారం అందించారు. నారా భువనేశ్వరమ్మ కానుకగా మధ్యాహ్న భోజనం సైతం పేదలంతా స్వీకరించాలని కోరారు.ఆ ఏర్పాట్లను ప్రారంభించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు.కొత్తపేట ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంచారు. కొత్తూరు సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్లో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం అయన ఆకుల రామకృష్ణ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న కార్యకర్తలను సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ దురంధరుడు,అంచెలంచెలగా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన గొప్ప నాయకుడు నారా చంద్రబాబు నాయుడని, ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.చంద్రబాబు నాయుడు సారథ్యంలో నాలుగవసారి తాను ఎమ్మెల్యేగా పనిచేస్తూ ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. చంద్రబాబు నాయుడు గురించి ఎంత మాట్లాడినా తక్కువే అవుతుందన్నారు. అవిశ్రాంత పోరాట యోధుడిగా,నిరంతర శ్రామికుడిగా, నిత్య విద్యార్థిగా ప్రపంచంలో అన్ని అంశాలపై పట్టు సాధించి, భవిష్యత్తును ముందుగానే ఊహించి రాబోయే తరాలకు మార్గాన్ని ఏర్పాటు చేసే మహోన్నత నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన కొనియాడారు. ముందు చూపుతో రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడని ప్రశంసించారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరమ్మ రూ.76 లక్షలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నా క్యాంటీన్లకు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. పేద ప్రజల పట్ల ఆ కుటుంబానికి ఉన్న ప్రేమ,శ్రద్ధ దీన్నిబట్టి అర్థమవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టుక అధికారం కోసం, ఆడంబరాల కోసం,పెత్తనం కోసం జరగలేదన్నారు. పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టడం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. పేద ప్రజల సేవలో తరిస్తున్న పార్టీ తెలుగుదేశం అన్నారు. సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అని నినదించిన మహనీయుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 44 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా, అధికారంలో ఉన్నా, లేకపోయినా పెద్ద ఎత్తున పేద ప్రజల కోసమే పనిచేస్తూ ఉందన్నారు. అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు నాడు సైతం సేవా కార్యక్రమాలే పరమావధిగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు.రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం పునాది వేశారని, అయితే 2019లో కూడా అది కొనసాగి ఉంటే ఈ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. మధ్యలో ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ ఒక విధ్వంసకర పాలన జరిగిందన్నారు. ఆ ఐదేళ్లలో అన్ని రంగాలు కుదేలయ్యాయన్నారు. వైకాపా పాలన అనే చేదు అనుభవం, ఆ ఐదేళ్ల అరాచక పాలన ఇక తిరిగి రాదన్నారు. విధ్వంసకర పాలనను ప్రజలు ఇక ఎన్నటికీ కోరుకోరన్నారు. విధ్వంసకారుల్ని అరాచక వాదుల్ని మరలా, మరలా ప్రజలు కోరుకునే పరిస్థితి లేదన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం 2029లో సైతం ఘన విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకుని, ప్రజల అభివృద్ధి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకెళ్తుందనడంలో ఏవిధమైన సందేహం లేదన్నారు. చంద్రబాబు నాయుడు జీవితమే ఒక ఆదర్శంగా, సందేశంగా తీసుకుని అందరూ తమ జీవితాల్లో ముందుకు వెళ్లాలన్నారు.ఆయన అనేక అవమానాలు పొందారని, వాటన్నిటిని అధిగమించి, ప్రజాభిమానం పొందారని, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, కోట్లాది రూపాయల పెట్టుబడులు తెచ్చి నేడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్తున్నారన్నారు. ఆయన బాటలో మనమంతా మన రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో శ్రీకాకుళంలో పోలీసుల కఠిన చర్యలు






**శ్రీకాకుళం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ : 20**

శ్రీకాకుళం జిల్లాలో రహదారి భద్రతను పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం లక్ష్యంగా జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం శ్రీకాకుళం పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ ఉపయోగించాలని పోలీసులు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. అలాగే సెల్‌ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, అతివేగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధిస్తున్నారు. ఇక గంజాయి, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తూ, భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా పోలీసులు కోరుతున్నారు.

## సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా అన్న క్యాంటీన్‌లో టిఫిన్ పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలోని అన్న క్యాంటీన్‌లో పేదలకు టిఫిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం ప్రజలకు అండగా నిలవాలనే లక్ష్యంతో అన్న క్యాంటీన్ల ద్వారా తక్కువ ధరకు ఆహారం అందించడం గొప్ప సంకల్పమని కొనియాడారు. అలాగే, సీఎం సతీమణి నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం రూ. 76 లక్షల విరాళం ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సహాయం ద్వారా మరింత మందికి ఆహారం అందేలా అవకాశం కలుగుతుందని తెలిపారు. అన్న క్యాంటీన్‌లో టిఫిన్ పంపిణీ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఎనిమిదోవ పోషణ్ పక్వాడ కార్యక్రమం..

**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 20**

అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి లంక ఊదపోడు అంగన్వాడి సెంటర్ 195 నందు ఎనిమిదోవ పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించినారు. ముఖ్యఅతిథిగా రాజోలు ఐసిడిఎస్ అధికారి ని సిహెచ్ ఇందిరా పాల్గొని పిల్లలు పిల్లల యొక్క తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలను సెల్ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండాలని, జంక్ ఫుడ్స్ తినకూడదని, తల్లితండ్రులను పిల్లలతో ఎక్కువగా ఇంట్రాక్ట్ అవుతూ ఉండాలని, సాల్ట్, ఆయిల్, షుగర్ వాడటం వలన ఒబిసిటీ వచ్చే అవకాశం ఉందని, అందువలన పిల్లలకు వాటి వాడకని తగ్గించాలని సూచించారు. రెండు సంవత్సరముల లోపే పిల్లల బ్రెయిన్ డెవలప్ 80% జరుగుతుందని అందువలన పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వై భారతి, ఏఎన్ఎం భవాని, అంగన్వాడీ టీచర్స్ కొండా ఆశాజ్యోతి, వి దుర్గాభవాని, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోళ్లపాలెం గ్రామంలో కల్వర్టును ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి...



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ రోళ్లపాలెం గ్రామంలో 13.50 లక్షల రూపాయల ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించిన కల్వర్టును ఎంపీ హరీష్ బాలయోగి ప్రారంభించారు. అనంతరం గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

## పేదవాడి ఆకలి తీర్చడమే చంద్రన్న లక్ష్యం..

### రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో అన్నదానానికి నిధులు సమకూర్చిన నారా భువనేశ్వరి

### చంద్రన్న జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం

### అన్న క్యాంటీన్ వద్ద స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

నవ్యాంధ్ర నిర్మాత, అభివృద్ధి ప్రదాత, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, అమలాపురం పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద పేదలకు భారీగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొని, స్వయంగా పేదలకు అన్నం వడ్డించి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అన్న క్యాంటీన్లలో ఈరోజు జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి అయ్యే ఖర్చును చంద్రబాబు నాయుడు, సతీమణి నారా భువనేశ్వరి స్వయంగా భరించడం వారి సేవా నిరతికి నిదర్శనమని ఎమ్మెల్యే కొనియాడారు. పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రన్న ప్రారంభించిన ఈ అన్న క్యాంటీన్లు నేడు లక్షలాది మందికి ఆసరాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విలాసాలకు దూరంగా,పేద ప్రజల మధ్య సేవా కార్యక్రమాలతో చంద్రబాబు పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అమలాపురం నియోజకవర్గంలో వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అన్న క్యాంటీన్లు నిరుపేదలకు, కూలీలకు వరప్రసాదమని, చంద్రన్న పాలనలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అన్న క్యాంటీన్ నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. పేదలకు స్వయంగా అన్నం వడ్డించిన ఎమ్మెల్యే ని అక్కడి ప్రజలు అభినందించారు.

## ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### పదవి విరమణ వయస్సును 62 సంవత్సరాల పెంచాలి.

### ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు అమలుపరచాలి -ఉద్యోగ భద్రతతో పాటు సంక్షేమ పథకాలు అందించాలి

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదరించి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు, ఏలూరు పశ్చిమగోదావరి జిల్లాల ఏపీ జేఏసీ అధ్యక్షులు చోడవరం శ్రీనివాసరావు యు వి పాండురంగారావు ప్రభుత్వాన్ని కోరారు. గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఏలూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగభూషణం, సుబ్బారావు, కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు ఏలూరు పశ్చిమగోదావరి జిల్లాల ఏపీ జేఏసీ అధ్యక్షులు శ్రీనివాసరావు పాండురంగారావు ముఖ్య అతిథులుగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వారు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అతి తక్కువ వేతనానికి అంకితభావంతో పనిచేస్తూ అభద్రతాభావానికి గురి అవుతున్నారని తెలిపారు. పనికి తగ్గ వేతన మందక ఒకే కార్యాలయంలో పనిచేసే ఒకే రకమైన ఉద్యోగికి వేతనాల్లో వారి వ్యత్యాసం ఉందన్నారు. ప్రభుత్వంలో పని చేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎందుకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేసే అన్ని రకాల ఉద్యోగులకు పదవి విరమణ వయసు 62 సంవత్సరాలు కాగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 60 సంవత్సరాలు మాత్రమే వర్తింపజేస్తూ అసమానంగా చూస్తున్నారని వారికి కూడా 62 సంవత్సరాలు వయోపరిమితి పెంచాలన్నారు. ఉద్యోగుల తాత్కాలిక భద్రత కొరకు ఆప్కాస్ ఏర్పాటు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో భద్రత కొరవడి ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా జీతాలు ఇవ్వడంతో ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా చూపడంతో ఎన్నో ఏళ్లుగా వారు వారి కుటుంబ సభ్యులు పొందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇతర రాయితీలు కోల్పోయారని తెలియజేశారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న ఔట్సోర్సింగ్



ఉద్యోగుల న్యాయమైన సాధ్యమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా ఏపీ ఎన్జి జీవో, ఏపీజేఏసీ కృషి చేస్తుందని,ఈ శ్రీనివాసరావు, పాండురంగారావు తెలిపారు. గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మూడు జిల్లాలలో అసోసియేషన్ బలోపేతం చేసుకుని సమస్యల సాధన పట్ల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ ఏకతాటిగా ముందుకు నడవాలని వారు సూచించారు.

**జిల్లా నూతన కమిటీ ఏర్పాటు..**

గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి ఆదివారం ఏలూరు లో జరిగిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా నూతన కమిటీ ఎన్నికయింది. కమిటీలో జిల్లా అధ్యక్షులుగా నాగభూషణం (గృహ నిర్మాణ శాఖ), జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుబ్బారావు (పశుసంవర్ధక శాఖ), మరో 20 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన జిల్లా కమిటీ సభ్యులను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోసం జిల్లా ఆల్ డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ దొడ్డ కాశి ,చైర్మన్ సంసాని వెంకటేశ్వరరావు, ఏపీఎన్జీవో, ఏపీజేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ఎస్ హరినాథ్,మహిళా ఉపాధ్యక్షురాలు ఎం లీలారాణి ,గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పరసారత్నం హైమావతి పశ్చిమగోదావరి జిల్లాలోని పలువురు ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విజన్ తోనే రాష్ట్ర అభివృద్ధి



**తాడేపల్లిగూడెం:( సిటిజన్ టైమ్స్) ఏప్రిల్ :20**

చంద్రబాబు విజన్ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ అనుభవంతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు. యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పించే విధంగా అత్యాధునిక టెక్నాలజీకి కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నారని అన్నారు. కు టమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేనివైసీపీ నేతలు అసత్య ప్రచారం తో ప్రజలను తప్పుదో పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ సహకారం,చంద్రబాబు విజన్ పవన్ కళ్యాణ్ నిజాయితీ లతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. చంద్రబాబు జన్మదిన వేడుకల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గౌతమి ఆసుపత్రిలో రక్తదానం, ప్రభుత్వ ఆసుపత్రిలో గుడ్లు పాలు పంపిణీ చేశారు, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ఆటో కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీ,వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, ఎంపీపీ, కట్టు బోయిన వెంకటలక్ష్మి, చాపల రమేష్,వాడపల్లి సబ్మిషన్ కృష్ణ మోహన్,సుబ్బరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, వెంగళరావు, ఒట్టికూటి అబ్బు, నర్సి సోమేశ్వరరావు, పసల కొండ,బుడ్డి, సాయిబాబా, మద్దిపాటి ధర్మేంద్ర, బేతిన గిరి, బడుగు పెద్ద, రామ లక్ష్మణ్, అయినం బాలకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి...



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా అమలాపురం రూరల్ రోళ్లపాలెం గ్రామంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఎంపీ హరీష్ బాలయోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన కేక్ ను కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాగర సంగమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు...



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 20**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం లో ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలను రాజోలు నియోజకవర్గం లోని అంతర్వేదిలో పవిత్రమైన సాగర సంగమ ప్రాంతంలో గోదావరిలో బోట్లపై వినూత్నంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాజోలు నియోజకవర్గం ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పడవలను ముఖ్యమంత్రి చంద్రబాబు జండాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గోదావరి మధ్యలో బోట్లపై ఏర్పాటుచేసిన పుట్టినరోజు కేకును అమూల్య కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ సమీపంలోని గోదావరి నది మధ్యలో విజినరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు మత్స్యకార సోదరుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తు తరాల కోసం ముందు చూపుతో ఆలోచన చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు అని అమూల్య పేర్కొన్నారు. అనంతరం గోదావరి మధ్యలో బోట్లతో చేసిన విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడి సత్యనారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార సమితి సభ్యులు తిరుమాని ఆచారి, పొన్నాల విజయ్, మర్షికార సంఘ అధ్యక్షుడు ఇల్లంగి వెంకటరమణ, పినపోతు వెంకటేశ్వర్లు, పోతాబత్తుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న గ్యాంగ్‌ను అరెస్టు చేసిన పోలీసులు

### సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్20**

మండలం లోని అంబికాపల్లి గ్రామంలో నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న గ్యాంగ్‌ను పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ఏప్రిల్ 20.,2026 ఉదయం అంబికాపల్లి గ్రామంలో ఉన్న ఒక కిరాణా దుకాణానికి ఇద్దరు వ్యక్తులు వచ్చి రూ. 500 నోటును మార్పిడి చేయడానికి ప్రయత్నించారు. దుకాణ యజమానికి అనుమానం వచ్చి ఆ నోటును పరిశీలించగా అది నకిలీగా గుర్తించారు. వెంటనే వారిని ప్రశ్నించగా, వారు మోటార్ సైకిల్‌పై పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే స్థానికుల సహాయంతో వారిని అదుపులోకి తీసుకుని రామచంద్రపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఫిర్యాదు ఆధారంగా క్రైం నెంబర్ 62/2026 రామచంద్రాపురం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు పలివెల నూకరాజు ఇతరులతో కలిసి ఆర్థిక లాభం కోసం నకిలీ రూ.500 నోట్లు మార్పిడి చేస్తున్నట్లు వెల్లడైంది. మరింత విచారణలో, నూకరాజు తనకు జైల్లో పరిచయమైన మీసాల అప్పలరాజు, బత్తుల శ్రీను, మట్టాడి దేవి ప్రసాద్‌లతో కలిసి నకిలీ కరెన్సీ తయారీకి కుట్ర పన్నినట్లు తెలిసింది. బెయిల్‌పై విడుదలైన తరువాత, వేములపల్లి గ్రామంలోని వైఎస్ఆర్ నగర్‌లో ఉన్న ఒక గదిలో నకిలీ నోట్ల ముద్రణ కోసం అవసరమైన పరికరాలను కొనుగోలు చేసి, రూ.500 నకిలీ నోట్లను ముద్రించడం ప్రారంభించారు. నిందితుల ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వేములపల్లి గ్రామంలోని ఆ గదిపై దాడి నిర్వహించి, మీసాల అప్పలరాజు, బత్తుల శ్రీను, మబ్బాడి దేవి ప్రసాద్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.500 నకిలీ నోట్ల 46 పేపర్లు, నకిలీ నోట్ల ముద్రణ పరికరాలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన రామచంద్రపురం సీఐ ఎమ్.వెంకట నారాయణ, ఎస్ఐ, ఎస్.నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా, అభినందించారు.

# పి.డి.ఎస్ (రేషన్) బియ్యం అక్రమ నిల్వలపై మెరుపు దాడులు

## – భారీగా స్టాక్ సీజ్ –జిల్లా పౌరసరఫరాల ఉదయ భాస్కర్

**అమలాపురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

కోనసీమ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి, రీ-సైక్లింగ్ చేసి ఎగుమతి చేస్తున్నారన్న పక్కా సమాచారంతో కోనసీమ జిల్లా సరఫరా అధికారి నేతృత్వంలోని బృందం పలు దాడులు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు దీనిలో భాగంగా రామచంద్రపురం డిప్యూటీ తహసీల్దార్, విలేజ్ రెవెన్యూ అధికారు లతో కలిసి శ్రీ సాయి మణికంఠ ట్రేడర్స్ రైస్ మిల్లుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారన్నారు.?అధికారులు మిల్లుకు చేరుకున్న సమయంలో మిల్లు యజమాని ప్రాంగ ణానికి తాళాలు వేసి పరారయ్యారన్నారు. వెంటనే స్పందించిన అధికారులు యజమానిని అదుపులోకి తీసుకుని, మిల్లు తలుపులు తీయించి సోదాలు నిర్వహించారన్నా రు. ఈ తనిఖీల్లో భారీ ఎత్తున పి.డి.ఎస్ బియ్యం నిల్వలు బయటపడ్డాయ న్నారు. టెక్నికల్ స్టాఫ్ సభ్యుడు సత్యరాజ్ తన కిట్ ద్వారా రసాయన పరీక్షలు నిర్వహించి, బియ్యంలో ఫోర్టి ఫైడ్ రైస్ కెర్నల్స్ ఉన్నట్లు ధృవీకరించారన్నారు. పట్టుబడిన రైస్, ప్రభుత్వ రేషన్ బియ్యమేనని నిర్ధా రణ అయ్యిందన్నారు. పిడిఎఫ్ బియ్యం 60 మెట్రిక్ టన్నులు నూకలు 100 మెట్రిక్ టన్నులు, బాయిల్డ్ రైస్ 4 మెట్రిక్ టన్నులు నిల్వ



ఉందని దీని విలువ సుమారుగా రూ. 55 లక్షలు ఉంటుందన్నారు. మిల్లు యజమాని దొర బాబు, అకౌంటెంట్ సోరంపూడి రాజులను విచారించగా, వారు పేద ప్రజల నుండి కేజీ రూ.23 చొప్పున రేషన్ బియ్యాన్ని సేకరించి, సోర్టెక్స్ మిషన్ ద్వారా శుద్ధి చేసి, "సీలోని అనే బ్రాండ్ పేరుతో సంచు ల్లో నింపి, కాకినాడ పోర్టు ద్వారా కేజీ రూ 28 లకు విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు అంగీకరించార న్నారు.?సీజ్ చేసిన సరుకు విలువ రూ 50 లక్షలు దాటిన నేపథ్యంలోజిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ కోర్టులో సెక్షన్ 6ఏ కింద



చట్టపరంగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమ కొనుగోళ్లు మరియు బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడిన నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతామన్నారు. ప్రభుత్వ బియ్యా న్ని అక్రమంగా తరలించినా లేదా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా నిరంతరం నిఘా కొనసాగుతుందని ఉదయ భాస్కర్ అన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నూరు శాతం పరిష్కారించాలి..

## - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్..



**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నూరు శాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు సీపీవో పీ.త్రినాథ్, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 368 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతతో పరిస్కరించాలన్నారు. పరిష్కార నివేదిక స్పష్టంగా అర్జీదారులకు సంతృప్తికరంగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూడాలని, సక్రమంగా ఆడిట్ నిర్వహణపై తమ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**రెవెన్యూ క్లినిక్ కు 25 అర్జీలు..:** రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది.ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్.. కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 25 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలకు సత్వర న్యాయమే లక్ష్యం

## జిల్లా ఎస్.పి. రాహుల్ మీనా



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటికి సత్వర పరిష్కారం చూపే లక్ష్యంతో ఈరోజు (సోమవారం) జిల్లా పోలీస్ కార్యాలయం నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్.పి.రాహుల్ మీనా,స్వయంగా బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితులతో ఎస్.పి ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను ఓపికగా విని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈరోజు కార్యక్రమంలో మొత్తం 36 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు సివిల్ సంబంధిత సమస్యలు ఉన్నాయి. అందిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపిస్తూ, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఎస్.పి. అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉండాలని, ప్రతి ఫిర్యాదును అత్యంత పారదర్శకంగా, జాప్యం లేకుండా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్.పి. బాధితులకు భరోసా ఇచ్చారు.

# జిల్లా ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

మన జనగణన మన వికాసానికి ప్రభుత్వ పథకాలు అమలులో పారదర్శకతకు ప్రజలకు పారదర్శకమైన సేవలు మౌలిక వసతుల కల్పన ఉపాధి అవకాశాల పెంపునకు జనగణన ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జనగణన ముమ్మరంగా జరుగుతోందన్నారు. ఇదే అదనుగా కొందరు సైబర్ నేరగాళ్లు, ఇళ్లకు రావడం లేదా ఫోన్లు చేసి తాము జనగణన సిబ్బంది అని చెప్పి ఓటీపీలు, ఇతర వివరాలు అడుగుతారన్నారు. ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలన్నారు. జనాభా లెక్కించే సిబ్బంది మీ నుంచి చరవాణి నంబరు తప్ప ఓటీపీలు అడగరన్నారు, వేలిముద్రలు,కళ్ల నుంచి ఐరిస్ తీసుకోరని,ఎవరైనా అడిగితే చెప్పొద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రస్తు తం జిల్లాలో జరుగుతున్న జనగణన ప్రక్రియపై ఆయన ప్రజలను అప్రమత్తం చేశారు.మే 1 నుంచి 30 వరకు సిబ్బంది ఇళ్లకు వచ్చి ఇంటి వివరాలు సేకరిస్తారన్నారు.ఈ నేపథ్యంలో సిబ్బంది విషయం లో అప్రమత్తంగా ఉండాల న్నారు. జనగణనలో ఓటీపీలు చెప్పొద్దని హితవు పలికారు.ప్రజలకు వచ్చే సందేహాల నివృత్తికి, సమస్యల పరిష్కారానికి 1855 టోల్ నంబరు ఫోన్ చేసి మాట్లాడ వచ్చునన్నారు.సిబ్బంది ప్రవర్తన శైలి, వారితో ఏమైనా సమస్యలు ఉన్న 1855 కి కాల్ చేసి ఫిర్యాదు చేయ వచ్చునన్నారు. జనాభా లెక్కల ప్రాధాన్యం, స్వీయ గణన చేసుకునే విధానం వివరిస్తూ జన గణన ప్రక్రియపై అవగాహన పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ ఈ డాట్ సెన్సెస్ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్‌పోర్టల్ ద్వారా సులభంగా స్వీయ గృహ గణన చేసుకోవచ్చునన్నారు.జన గణనకు వచ్చిన సిబ్బంది నిజమైన వారా



లేదా సైబర్ నేరగాళ్ల అని పరీక్ష చేయాలని, సిబ్బంది మెడలో గుర్తింపు కార్డు ఉందా లేదా ప్రజలు గమనించాలన్నారు. గుర్తింపు కార్డులోనీ క్యూ ఆర్ కోడ్ ఉంటుందని. దాన్ని స్కాన్ చేస్తే అతనికి వివరాలు కనిపించాలన్నారు.అప్పుడే వారు నిజమైన సిబ్బంది అని నిర్ధారించు కోవాలన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా 2,408 మంది ఎన్యూ మరేటర్లు, 388 మంది పర్యవేక్షకులు ఉన్నారన్నారు. వేరే కాకుండా కొంతమంది ఎన్యూమరేటరులు పర్యవేక్షక సిబ్బంది ని రిజర్వుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆరుగురి ఎన్యుమరెటర్లకు ఒక పర్య వేక్షకుడిని జనగణన పర్య వేక్షణ కొరకు నియమించడం జరిగిందని ఆయన ప్రకటనలో తెలిపారు.

# జనగణన వివరాల సేకరణ పారదర్శకంగా ఉండాలి






**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

మండల పరిషత్ కార్యాలయము, నందు ఇండ్ల జాబితా గణన పై చివరి బ్యాచ్ ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్ల కు మూడు రోజులు శిక్షణా తరగతులు ప్రారంభము అయినవి. మే 1 నుండి 30 వ తారీఖు వరకు వీరు వారికీ కేటాయించిన హౌస్ లిస్టింగ్ బ్లాకులనందు ప్రజలనుండి వారి ఇండ్ల స్థితి, వసతులు, మొదలైన 34 రకాల వివరాలను మొబైల్ యాప్ ద్వారా సేకరిస్తారని, ఈ జనగణనలో ప్రజల వివరాల సేకరణ పారదర్సకముగాను , ఖచ్చితత్వము గాను ఉండవలెను అని ప్రతీ ఇంటినీ సందర్శించి వివరాలు సేకరించవలెనని తహసిల్దార్,ఛార్జ్ ఆఫీసర్ తాడి సుబాష్ తెలిపారు. కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.ఎల్.యెన్. దీక్షితులు, డిప్యూటీ తహసిల్దార్ గోపాల కృష్ణ , ఏ.ఎస్.ఓ. కె .ఎల్.ఎన్. శాస్త్రి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామమోహన్ ,మండల ట్రయినర్లు రాంబాబు, దశరథరామయ్య , ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల లు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లో భోజనాలు వడ్డించిన ఎంపీ హరీష్ బాలయోగి...



**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్ లో భోజనాలు ఏర్పాటు చేయడంతో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం అన్నా క్యాంటీన్ లో స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తో కలిసి భోజనాలు వడ్డించడం జరిగింది. అన్నా క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన కేక్ ను ఎమ్మెల్యే బుచ్చిబాబు తో కలిసి కటింగ్ చేయడం జరిగింది.

# “జననేత చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే సందడి

**ఏలూరులో స్వయంగా తోపుడు బండి నడిపి రోగులకు పండ్ల పంపిణీ.**

**టీడీపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి విగ్రహానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాలాభిషేకం, భారీ కేక్ కటింగ్.**

**ఏలూరు సర్వజన ఆసుపత్రిలో రోగులకు పరామర్శ - మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం.**

**అన్న క్యాంటీన్లలో పేదలకు ఉచిత భోజనాలు - నారా భువనేశ్వరి గారి దాతృత్వం అభినందనీయమన్న చింతమనేని.**





**ఏలూరు:( సిటిజన్ టైమ్స్): ఏప్రిల్ 20:**

నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణ రూపకర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల సందడితో ఏలూరు నగరం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది.

**- విగ్రహానికి పాలాభిషేకం - వేడుకలు:**

ఏలూరులోని ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.

**- సేవా దృక్పథం - రోగులకు పండ్ల పంపిణీ:**

వేడుకల్లో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తనలోని సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రికి మామిడి పండ్ల తోపుడు బళ్లను ఆయనే స్వయంగా నడిపించుకుంటూ తీసుకువెళ్లడం అందరినీ ఆకట్టుకుంది. ఆసుపత్రిలోని ప్రతి వార్డుకు వెళ్లి, చికిత్స పొందుతున్న రోగులను, వారి బంధువులను పలకరించి మామిడి పండ్లను పంపిణీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పేదల పట్ల అంకితభావంతో పనిచేసి మెరుగైన చికిత్స అందించాలని వైద్యాధికారులకు సూచించారు.

**- మీడియాతో ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ..:**

“పేదల పాలిట పెన్నిధి, విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు.. ఆయన సతీమణి నారా భువనేశ్వరి గారు రూ. 76 లక్షల విరాళం అందించి రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ఉచిత భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఏలూరులోని స్టేట్ బ్యాంక్ వద్ద గల అన్న క్యాంటీన్ వద్ద ఉచిత భోజనానికి అదనంగా నాన్-వెజ్ వంటకాలను కూడా జత చేసి పేదలకు వడ్డిస్తున్నాం అని, సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యం ఆయన సమక్షంలోనే నెరవేరి, రాష్ట్రం అగ్రస్థానంలో నిలవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను” అని తెలిపారు. అన్న క్యాంటీన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వంటకాలను స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో దెందులూరు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ‘ప్రాజెక్టు పునర్విక’ ప్రకటించిన మంత్రి లోకేశ్

*అరుదైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఆసరా*

*కేంద్రం సహకారం.. అంతర్జాతీయ భాగస్వామ్యానికి ప్రణాళికలు*

**అమరావతి:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రిల్ 20**

అరుదైన ప్రాణాంతక జన్యుసంబంధ వ్యాధులతో బాధపడుతున్న పునర్విక లాంటి చిన్నారులకు ఆసరాగా నిలిచేందుకు ‘ప్రాజెక్టు పునర్విక’ను ప్రారంభిస్తున్నామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నవారికి బాసటగా నిలవడం, చికిత్స ఖర్చును తగ్గించడం, వ్యాధులకు ఔషధాలు దేశీయంగా తయారయ్యేలా చూడటం, బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలిచేందుకు ఓ వ్యవస్థను నిర్మించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలని వివరించారు. ఇందుకు కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. అంతర్జాతీయ ఔషధ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు, దేశీయ ఫార్మా కంపెనీలతో సంప్రదింపులు జరిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆదివారం ఎక్స్ వేదికగా తెలిపారు. “అరుదైన స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక చికిత్సకు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ అవసరమని తెలిసినప్పుడు విస్తుపోయాను. ఆ చిన్నారికి నేనెలా సాయం చేయగలనని ఆలోచించాను.నా సహాయం కేవలం ఒక బిడ్డకే పరిమితం కాకూడదని భావించాను. ఔషధం తయారీ, ధర, దేశానికి తీసుకురావడం తదితర అంశాల్ని పర్యవేక్షించాను. అనంతపురానికి చెందిన డాక్టర్ రమేశ్ కోనకి లాంటి ప్రముఖ వైద్యులతో మాట్లాడాను. అరుదైన వ్యాధుల గురించి ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. చికిత్సలు అందుబాటులో ఉన్నా.. అందుకు రూ.కోట్లు ఖర్చువుతుందని తెలిసి ఆశ్చర్యపోయాను. అప్పుడే ఇలాంటివారిని ఆదుకోవడానికి ఒక ప్రాజెక్టు చేపట్టాలనే ఆలోచన వచ్చింది’ అని నారా లోకేశ్ తెలిపారు.

**మిగతా పిల్లల పరిస్థితేంటి?**

“పునర్వికకు ఇంజెక్షన్ ఇస్తున్నప్పుడు కలిగిన భావోద్వేగాన్ని నా జీవితంలో మర్చిపోలేను. ఆ చిరుప్రాణాన్ని కాపాడేందుకు జరిగిన పోరాటం నన్ను కదిలించింది. ఇది ఒక వార్తగా కాక... కోట్ల మందిలో



ఓ భావోద్వేగాన్ని రగిలించింది. దేశవ్యాప్తంగా ప్రజలు మద్దతుగా నిలిచారు. విరాళాలిచ్చారు. ఆ చిన్నారి అదృష్టవంతురాలు. కానీ మిగతా వారి పరిస్థితేంటి? అందుకే ప్రాజెక్టు పునర్విక పేరుతో ఒక అడుగు ముందుకు వేస్తున్నాను” అని లోకేశ్ తెలిపారు. “పునర్వికకు జీవితంలో రెండో అవకాశం లభించింది. అరుదైన వ్యాధులతో బాధపడుతున్న మరెందరికో ఈ అవకాశం దక్కేలా చూడాలి. ఒక బిడ్డ భవిష్యత్తు వారి తల్లిదండ్రుల ఆర్థిక స్తోమతపై ఆధారపడకూడదు. మనం కలిసి దీన్ని సాధించగలం.. సాధిస్తాం కూడా” అని లోకేశ్ పేర్కొన్నారు.

## ఖతర్ దేశంలో ఆపదలో చిక్కుకున్న యానం మహిళకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆపన్న హస్తం

**స్వదేశానికి రప్పించిన కోనసీమ వలస దారుల కేంద్రం**



**అమలాపురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

ఖతార్ దేశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న యానాం ప్రాంత దరియాల తిప్ప కు చెందిన దండు ప్రోలు వీరవేణిని జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో సురక్షితంగా భారతదేశానికి రప్పించారు. బాధితురాలు ఎదుర్కొన్న నరకయాతన నుంచి విముక్తి లభించడంతో ఆమె కుటుంబ సభ్యు లు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే ఉప్పల గుప్తం గ్రామానికి చెందిన ఏజెంట్ పి. ఆదినారాయణ ద్వారా నాగలక్ష్మి (వీరవేణి) 2025 మార్చిలో ఉపాధి కోసం ఖతార్ వెళ్లారు. అక్కడ ఒక ఇంట్లో పనికి చేరిన ఆమెను, ఆ తర్వాత ఆమెకు తెలియకుండానే సౌదీ అరేబియాకు తరలించారు. బాధితురాలు యజమానుల నుంచి తీవ్రమైన శారీరక, మాన సిక వేధింపులు. కనీసం తినడానికి సరైన ఆహారం అందించకపోవడం, నిరాశ పని ఒత్తిడి భరించలేక మిమ్మల్ని మళ్లీ చూడలేనేమో, ఇక్కడే చనిపోతానేమో అని కుటుంబ సభ్యుల వద్ద విలపించడం.బాధితురాలి దీనస్థితిని తెలుసుకున్న కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వేడుకోగా, ఆయన వెంటనే స్పందిం చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కే సీ ఎం బృందం రంగంలోకి దిగింది. ఏజెంట్‌తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి, ఒత్తిడి తీసుకువచ్చి వీరవేణిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావ డంలో కీలక పాత్ర పోషిం చింది.ఈ సందర్భంగా కేంద్ర సమన్వయ అధికారి జి రమేష్ మాట్లాడుతూ, ఒక మహిళ ప్రాణాలను కాపాడ టంలో సహకరించిన జిల్లా యం త్రాంగానికి, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కడియాల సత్తిబాబు, షేక్ బీబి సఫియా తదిత రులు పాల్గొని బాధితురా లిని పరామర్శించారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు

**కలికిరి మండల రిపోర్టర్ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

కలికిరిలోని అమర్నాథ్ రెడ్డి భవన్ నందు కార్యకర్తలతో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకుంటూ పెద్ద కేక్ కట్ చేసి అందరూ ఆనందాన్ని పంచుకున్నారు ఘనంగా పెద్ద కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు చంద్రబాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రబీ ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభం

**రవాణాకు 210 వాహనాలు సిద్ధం -అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం రామచంద్రపురం మండలం వేగయమ్మపేట రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని ధాన్యం సేకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలవడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. “అన్నదాత సుఖీభవ” పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని, రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతుల సౌకర్యార్థం ప్రతి రైతు సేవా కేంద్రం వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టినట్లు, రైతులకు కావలసిన గోనె సంచులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

**రవాణా సదుపాయాలు..:** ఇప్పటికే 210 రవాణా వాహనాలను జిపిఎస్ రిన్యువల్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచినట్లు మంత్రి తెలిపారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. మిల్లుల ద్వారా ధాన్యం సేకరణకు సంబంధించి సుమారు రూ.155.73 కోట్ల బ్యాంకు గ్యారంటీలు సేకరించినట్లు వెల్లడించారు.

**మద్దతు ధర -- రైతుకు న్యాయం..:** రబీ 2025-26 సీజన్‌కు కామన్ రకానికి 75 కేజీలకు రూ.1777 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కనీస మద్దతు ధర కంటే తక్కువకు అమ్మకూడదని సూచించారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, శుభ్రం చేసి రైతు సేవా కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి సూచించారు.

**దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..:** దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని, చెల్లింపులు సకాలంలో జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు మంత్రి సుభాష్ ఆదేశించారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సొసైటీ చైర్మన్ మేకా జానకిరామయ్య,రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీను బాబు, శ్రీవేగయ్యమ్మపేట స్పెషల్ ఆఫీసర్ బి. ముత్యంజయరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు బి. నాగ కుమార్, రామచంద్రపురం వ్యవసాయ అధికారి టీవీఆర్ మణిదీప్, కే.గంగవరం మండల వ్యవసాయ అధికారి ఏ. సద్గురు మూర్తి, కాజులూరు వ్యవసాయ అధికారి ఈ. అశోక్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా బండారులంక శ్రీ గంగాదేవి మురుగులమ్మ తీర్థం



**అమలాపురం రూరల్ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

మండలం మండలంలోని బండారులంక శ్రీ శ్రీ శ్రీ గంగా దేవి మురుగులమ్మ తీర్థం సందర్భంగా ..దేవాంగయూత్ వారు ఏర్పాటు చేసిన .. గజమాలను అమ్మాన గద్దె నుండి దేవాంగ యూత్ సభ్యులు భారీ ఊరేగింపు గా తీసుకుని వెళ్లి అమ్మ వారికి అలంకరించితారు. ఈ సందర్భంగా గజ మాల కు హారతిలిచ్చి కొబ్బరికాయ కొట్టి నైవేద్యం సమర్పించిన శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి,చంద్రకళ దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవము...





**మలికిపురం సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 20**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మలికిపురం సెంటర్‌లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజోలు నియోజకవర్గ శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలో కష్టపడి పనిచేసే నాయకుల్లో ముందు వరుసలో నిలిచే గొప్ప రాజనీతిజ్ఞుడు అని అన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు చంద్రబాబు నాయుడు నని పేర్కొన్నారు. నీతి, నిజాయితీతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సంకల్పంతో నిరంతరం పనిచేస్తున్న నాయకులు రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారని, అలాంటి నాయకుల్లో చంద్రబాబు నాయుడు ఒకరని తెలిపారు. చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం తెలుగు ప్రజలందరికీ పండుగ రోజువంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య, మాలే శ్రీనివాస్, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ**




**పి గన్నవరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలం క్యాంప్ కార్యాలయం వద్ద పి. గన్నవరం నియోజకవర్గానికి చెందిన డ్వాక్రా యానిమేటర్లకు ప్రభుత్వం అందించిన మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల వ్యవధిలో మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు పథకం, మూడు గ్యాస్ సిలిండర్ల పథకం వంటి కార్యక్రమాలతో పాటు, ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి డ్వాక్రా యానిమేటర్లకు మొబైల్ ఫోన్లు అందిస్తున్నామని చెప్పారు. ఈ ఫోన్ల ద్వారా ప్రతి లబ్ధిదారునికి పథకాల సమాచారాన్ని సమర్థవంతంగా చేరవేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం ఈరోజు కావడం విశేషమని పేర్కొన్నారు. డ్వాక్రా వ్యవస్థను ప్రవేశపెట్టింది ఆయనేనని గుర్తుచేస్తూ,ఈ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి డ్వాక్రా యానిమేటర్ తమ గ్రామాల్లో సేవాభావంతో పనిచేస్తూ, ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 172 మంది యానిమేటర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే 40 మందికి రూ.52 లక్షల విలువైన డ్వాక్రా రుణాలు అందజేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ప్రభుత్వం మంజూరు చేసిన ఎగ్గ్ కార్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్లు, ఏటీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని సన్మానించిన దద్దాల



**పామూరు, (సిటిజన్ టైమ్స్) ఏప్రిల్ 20**

వైఎస్సార్సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోమవారం ఒక ప్రైవేటు కార్యక్రమానికి కనిగిరి కి విచ్చేసిన సందర్భంగా కొత్తూరు ఆంజనేయులు స్వామి దేవస్థానం వద్ద కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. దద్దాలతోపాటు షేక్ అబ్దుల్ గఫార్, సూరసాని మోహన్ రెడ్డి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, రాచపూడి మాణిక్యరావు,గూడూరి అబ్రహం లింకన్, పులి శాంతి, తమ్మనేని సుజాత, సిరుప గోవర్ధన్ రెడ్డి, అయిమల్ల నాగమణి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, ఎర్రబల్లి దేవరాజు, దరిశి సుబ్రహ్మణ్యం, కాసుల పెద్ద గురవయ్య, శ్యామల సాంబిరెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, కలికాయి నారాయణ, రేగుల బాలయ్య చౌదరి, అచ్చాల శ్రీనివాసుల రెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, మూలే యోగిరెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, భూమిరెడ్డి రామచంద్రారెడ్డి, సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, మల్లెల వెలుగొండయ్య, ఆవుల నారాయణరెడ్డి, పలుకూరి భాస్కర్, షేక్ కరిముల్లా, షేక్ నాగూర్ వలి,షేక్ షకీల, మద్దిశెట్టి భారతి, కుమ్మరి కుంట రవి, ఏకుల వెంకటసుబ్బారెడ్డి, తమ్మినేని రమణారెడ్డి, కోడూరు పెద్దిరెడ్డి, పోతిరెడ్డి రమణారెడ్డి, ప్రతి సురేష్ రెడ్డి, దేవి రెడ్డి నారాయణరెడ్డి, మడతలే వెంకటేశ్వర్ రెడ్డి, మల్లెల నాగేందర్ రెడ్డి, లైలా కిషోర్ సత్కరించిన వారిలో ఉన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు, (సిటిజన్ టైమ్స్) ఏప్రిల్ 20**

ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు గిద్దలూరు పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఎండలు మండిపోతున్నాయని, బాటసారులు, సామాన్య ప్రజల సౌకర్యార్థం పురపాలక సంఘం ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఇటువంటి మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రాచర్ల మండలం, అనుమలపల్లె గ్రామంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు గారి 76వ జన్మదిన వేడుకలు నిర్వహించారు





**గిద్దలూరు (సిటిజన్ టైమ్స్) ఏప్రిల్ 20**

శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, గ్రామంలో కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు అనంతరం పేదలకు అన్న ప్రసాద సమారాధన నిర్వహించారు .అశోక్ రెడ్డి స్వయంగా పేదలకు అన్నం వడ్డించారు . విజన్ లీడర్ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ "నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత, దార్శనికుడు శ నారా చంద్రబాబు నాయుడు 76వ పడిలోకి అడుగుపెట్టడం మనందరికీ గర్వకారణం. ఆయన అనుభవం, విజన్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో అవసరం. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత నాయకుడు ఆయన. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో రాష్ట్రం మళ్ళీ సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షిస్తున్నాము," అని పేర్కొన్నారు. బిఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ నాయ కులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై బాబు.. జై జై బాబు అంటూ కార్యకర్తల నినాదాలతో మార్మోగింది.

# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎంపీ

**ఏలూరు (సిటిజన్ టైమ్స్) ఏప్రిల్ 20**

కొద్ది రోజుల విరామం తర్వాత ఏలూరు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు పార్లమెంట్ పరిధిలో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ముందుగా ఉదయం తన నివాసం వద్ద పార్టీ కార్యకర్తలు తీసుకువచ్చిన కేక్ కట్ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, అనంతరం ఏలూరు టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి కట్ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తన క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేక్ కట్ చేసి, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..:** ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న అనంతరం వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న 60 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. రూ. 64 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎంపీ పుట్టా



మహేష్ కుమార్ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద అన్నా క్యాంటీన్ కు చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. భోజనానికి వచ్చిన ప్రజలకు స్వయంగా వడ్డించిన ఎంపీ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



**మద్ది లో ప్రత్యేక పూజలు..:** సోమవారం మధ్యాహ్నం మద్ది ఆంజనేయస్వామి క్షేత్రాన్ని సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి భక్తులను పలకరించిన ఎంపీ.. మనస్ఫూర్తిగా నమ్మి కొలిస్తే కోరిన కోరికలు తీర్చే మద్ది క్షేత్రంపై తనకు అపార విశ్వాసం ఉన్నదని, తరచుగా ఈ క్షేత్రాన్ని దర్శించడం తనకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుందని తెలిపారు.

# కిమ్స్ ప్రాంగణంలో గల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

## - అందరూ ఆహ్వానితులే - కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవములు ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నామని, ఈ ఉత్సవాలకు అందరూ ఆహ్వానితులే అని, స్థానిక భక్త జనులందరు ఈ ఉత్సవాలకు విచ్చేసి స్వామిని దర్శించి తరించ వలసినదిగా కిమ్స్ చైర్మన్ కె.వి.వి సత్యనారాయణ రాజు ,బదరీ లక్ష్మి దంపతులు, ఎం,డి. రవి వర్మ శేష పవిత్ర దంపతులు ఇ.డి. .శశి వర్మ, వెంకట లక్ష్మి దంపతులు కోరారు. ఈ ఉత్సవాలలో మొదటి రోజు ఏప్రిల్ 21 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 5 గంటలనుండి సంకల్పము, విశ్వక్సేన పూజ,అభిషేకము, స్వామి వారిని పెండ్లి కుమారుని చేయుట, దేవేరులను పెండ్లి కుమార్తెలను చేయుట, అర్చనా కార్యక్రమములు జరుగును. సాయంత్రం 5 గంటల నుండి వాస్తు హోమం , ధ్వజారోహణ మరియు తీర్థ ప్రసాద వితరణ జరుగును. తదుపరి భగవద్గీతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ బ్రహ్మశ్రీ డా.డి.ఎల్.గంగాధర శాస్త్రి చే గీతా ప్రవచన కార్యక్రమము జరుగును. రెండవ రోజు అనగా ఏప్రిల్ 22వ తేదీ బుధ వారం ఉదయం 5 గంటల నుండి అర్చన, లక్ష్మి హోమం, నీరాజనం మరియు మంత్రపుష్పం కార్యక్రమాలు జరుగును. తదుపరి 8 గంటలకు స్త్రీలచే అమ్మవార్లకు సామూహిక కుంకుమ పూజ జరుగును. సాయంతం 5 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము తీర్థ ప్రసాద వితరణ జరుగును. మూడవ రోజు అనగా ఏప్రిల్ 23వ తేదీ గురు వారం ఉదయం సుదర్శన హోమమం,పూర్ణాహుతి, చక్ర స్నానం తదితర కార్యక్రమాలు జరుగును. మధ్యాహ్నం 3 గంటలకు స్వామి వారి గ్రామోత్సవం జరుగును. సాయంత్రం 5 గంటలకు అర్చన, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరుగును.

# చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డీజీపీ



**మంగళగిరి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 20**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంగళగిరిలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు : పాల్గొన్న పల్లా



**అమరావతి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ : 20**

అమరావతి సమీపంలోని మంగళగిరిలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహభరిత వాతావరణంలో సంబరాలు జరిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు 76 కేజీల భారీ కేక్ కట్ చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. అనంతరం "మన చంద్రన్న--2" పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చిన దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు నాయుడే నని కొనియాడారు. రాష్ట్రాన్ని సాంకేతికత, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాల్లో ముందంజలో నడిపించిన నాయకత్వం ఆయనదేనని పేర్కొన్నారు. ఇక పార్టీ నాయకులు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పునర్నిర్మాణ దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ,



డిజిటల్ పాలన, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వివరించారు. ఈ వేడుకల సందర్భంగా పార్టీ కార్యాలయంలో పూలమాలలు అర్పించి, కేక్ పంపిణీ చేశారు. అభిమానులు, కార్యకర్తలు "హ్యాపీ బర్త్‌డే చంద్రన్న" అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కొందరు సేవా కార్యక్రమాలుగా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. చివరగా, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండి, రాష్ట్ర ప్రజలకు మరింత కాలం సేవ చేయాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో గృహ నిర్మాణాల వేగవంతానికి చర్యలు...

## - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్







**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

జిల్లాలోని గృహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. గృహ నిర్మాణ శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ ఇతర ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వివిధ దశలో ఉన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0, 2.0; గ్రామీణ్ కింద 62,478 గృహ నిర్మాణాలకుగాను ఇప్పటివరకు 34,054 గృహాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్లులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంటు ఇతర నిర్మాణ సామాగ్రి అందుబాటులో ఉందన్నారు. వాతావరణం గృహ నిర్మాణాలకు అనుకూలంగా ఉందని,అధికారులు గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ మేనేజర్ కే సురేష్, కాకినాడ, పెద్దాపురం ఈఈలు కె.ఎస్.ఎన్. రెడ్డి, ఎల్. శ్రీనివాసు ఇతర డీఈలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కంకటాల రామం



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 20**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కార్యక్రమాల్లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం అమలాపురం కాపు కళ్యాణ మండపంలో జరిగిన మెగా వైద్య శిబిరము, అన్నా క్యాంటీన్ నందు అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు , టిడిపి శ్రేణు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాన్వీ లుక్: ఆ నడుము మడతలో దాగిన హొయలు







నేటితరం కథానాయికల్లో జాన్వీ కపూర్ ఒక తిరుగులేని -షో స్టాపర్-గా దూసుకుపోతోంది. ఫ్యాషన్ సెన్స్ విషయంలో ఈ బ్యూటీని కొట్టేవాళ్లే లేరని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైట్ అండ్ వైట్ ఫ్రాక్ లుక్ లో జాన్వీ ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా బ్యాక్‌లెస్ ఫోజులతో కుర్రకారులో గుబులు పుట్టిస్తోంది. పట్టీల ఫ్రాకులో జాన్వీ నడుము మడతలు నిజంగా గుబులు పుట్టిస్తున్నాయి.. జాన్వీ ఫోజులు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

కెరీర్ ప్రారంభంలో -ధడక్- సినిమాతో వెండితెరకు పరిచయమైనప్పుడు జాన్వీ నటన - లుక్స్ గురించి నెగటివ్ కామెంట్స్ చేసిన వారు కూడా ఇప్పుడు తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌కి ఫిదా అయిపోతున్నారు. కాలక్రమేణా గ్లామర్‌ను మెరుగుపరుచుకుంటూ ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. బికినీలో ఘాటైన పోజులు ఇచ్చినా.. స్విమ్ సూట్‌లో మెరిసినా లేదా స్టైలిష్ బ్లేజర్‌లో ప్రొఫెషనల్ లుక్‌లో కనిపించినా జాన్వీ శైలి అద్భుతంగా ఉంటుంది.కేవలం వెస్ట్రన్ దుస్తుల్లోనే కాకుండా.. సాంప్రదాయక చీరకట్టులోనూ జాన్వీ అచ్చమైన భారతీయ నారిలా కనిపిస్తుంది. అటు మోడ్రన్ గ్లామర్.. ఇటు డివోషనల్ లుక్.. ఇలా ఏ వేషధారణలోనైనా జాన్వీ ఒదిగిపోయే తీరు అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను పరిచయం చేస్తూ మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించుకుంటోంది. ఈ వైట్ ఫ్రాక్ లుక్ కూడా జాన్వీలోని గ్లామర్ కోణాన్ని మరోస్థాయికి తీసుకెళ్లింది. ప్రస్తుతం జాన్వీకపూర్ టాలీవుడ్‌లోనూ సత్తా చాటుతోంది. -దేవర- సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన -పెద్ది- (బుచ్చిబాబు సానా చిత్రం)లో నటిస్తోంది. ఈ భారీ ప్రాజెక్టులో జాన్వీ పాత్ర ఎలా ఉండబోతోందనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ చిత్రంలో జాన్వీ ఒక విభిన్నమైన గ్లామరస్ రోల్‌లో కనిపిస్తుందని సమాచారం. జాన్వీ గ్లామర్ యాటిట్యూడ్ కి మెగా ఫ్యాన్స్ కిల్ అవ్వడం ఖాయం.గ్లామర్ ఎలివేషన్ టాలెంట్ తో పాటు తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో సౌత్ - నార్త్ సినీ ఇండస్ట్రీలను జాన్వీ ఏకకాలంలో ఏలేస్తోంది. వైట్ డ్రెస్‌లో తను షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోలు ఫ్యాషన్ ప్రియులకు ఒక విజువల్ ట్రీట్‌గా నిలిచాయి. ఈ బ్యూటీ తన తదుపరి చిత్రం -పెద్ది-తో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## తిలక్ వర్మ సూపర్ సెంచరీ.. ముంబై భారీ స్కోరు




ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ యువ సంచలనం తిలక్ వర్మ అసాధారణ పోరాటంతో అదరగొట్టాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అద్భుత సెంచరీతో కదం తొక్కాడు. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా, ఒకవైపు సహచరులు వరుసగా విఫలమవుతున్నా, ఒంటరి పోరాటం చేసి ముంబైకి భారీ స్కోరు అందించాడు. కేవలం 45 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్ల సహాయంతో 101 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. తిలక్ వర్మ శతక విజృంభణతో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఐపీఎల్ లో తిలక్ వర్మకు ఇదే తొలి సెంచరీ.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్ డానిష్ మలేవార్ (2), క్వింటన్ డికాక్ (13), సూర్యకుమార్ యాదవ్ (15) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు. పవర్‌ప్లే ముగిసేసరికి ముంబై 44 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. గుజరాత్ బౌలర్ కగిసో రబాడ తన పదునైన బౌలింగ్‌తో ముంబై టాపార్డర్‌ను కుప్పకూల్చాడు.

ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ, మరో యువ బ్యాటర్ నమన్ ధీర్ (32 బంతుల్లో 45)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యత తీసుకున్నాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 52 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. నమన్ ధీర్ ఔటయ్యాక, తిలక్ వర్మ తన విశ్వరూపం ప్రదర్శించాడు.

కెప్టెన్ హార్దిక్ పాండ్యా (16 బంతుల్లో 15) నెమ్మదిగా ఆడగా, తిలక్ మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. గుజరాత్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి బౌండరీలు, సిక్సర్లతో పరుగుల వరద పారించాడు. ముఖ్యంగా ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ బౌలింగ్‌లో భారీ షాట్లు ఆడి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఆఖరి ఓవర్లలో తిలక్ ఆడిన తీరుతో ముంబై స్కోరు అమాంతం పెరిగింది. అతని అద్భుత ఇన్నింగ్స్ వల్లే ముంబై 200 పరుగుల మార్కుకు చేరువైంది.

గుజరాత్ బౌలర్లలో కగిసో రబాడ 4 ఓవర్లలో 33 పరుగులిచ్చి 3 వికెట్లతో సత్తా చాటాడు. మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో వికెట్ పడగొట్టారు. అయితే, తిలక్ వర్మ విధ్వంసం ముందు గుజరాత్ బౌలింగ్ తేలిపోయింది. అతని వీరోచిత సెంచరీతో ముంబై, గుజరాత్ ముందు 200 పరుగుల కఠినమైన లక్ష్యాన్ని నిర్దేశించింది.

## బుడ్డోడిని ఎంత పొగిడినా తక్కువే: వైభవ్ సూర్యవంశీపై అయ్యర్ ప్రశంసల వర్షం




ఐపీఎల్ 19లో దుమ్మురేపుతోన్న 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీపై పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్రశంసల వర్షం కురిపించాడు. వైభవ్ అద్భుతమైన ఆటగాడని.. అతడు టీమిండియా భవిష్యత్ ఆశాకిరణమని పొగిడాడు. "వైభవ్ ఒక అద్భుతమైన ప్రతిభావంతుడు. అతడిని వర్ణించడానికి ఎన్ని విశేషణాలు వాడినా సరిపోవు. వైభవ్ బ్యాటింగ్ విధ్వంసం చూస్తుంటే అతడు భవిష్యత్తుకు ఒక ఆశాకిరణమని భావిస్తున్నాను" అని అయ్యర్ ప్రశంసించాడు. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఆరు ఇన్నింగ్స్‌లలో 236కు పైగా స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు చేశాడు. తన డేరింగ్ అండ్ డాషింగ్ బ్యాటింగ్‌తో రాజస్థాన్ రాయల్స్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సీజన్?లో బుమ్రా, హేజల్ వుడ్, భువనేశ్వర్ వంటి టాప్ క్లాస్ బౌలర్లను అతడు ఎదుర్కొన్న తీరు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. బ్యాటర్లను గడగడలాడించే టీమిండియా పేస్ స్టార్ బుమ్రా బౌలింగ్?లో ఎలాంటి తడబాటు, బెదురు లేకుండా ఒకే ఓవర్లలో రెండు సిక్సర్లు బాది ఔరా అనిపించాడు ఈ 15 ఏళ్ల బుడ్డోడు. ఇక, ఈ సీజన్‌లో బ్యాటర్‌గా, కెప్టెన్‌గా శ్రేయర్ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఆరు ఇన్నింగ్స్‌లలో 208 పరుగులు సాధించి పంజాబ్ విజయాల్లో కీ రోల్ ప్లే చేశాడు. కెప్టెన్‌గా ఓటమన్నదే లేకుండా పంజాబ్?ను అజేయంగా ముందుకు నడిపిస్తున్నాడు. సర్పంచ్ సాబ్ కెప్టెన్సీలో పంజాబ్ ఆడిన ఆరు మ్యాచులకు ఆరింట్లో గెలిచి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేసులో దూసుకుపోతుంది.

## డ్రెస్సింగ్ రూమ్‌లో ఇన్ని కన్నీళ్లు ఎప్పుడూ చూడలేదు: వరుణ్ చక్రవర్తి

- ఈ ఐపీఎల్ సీజన్‌లో తొలి విజయాన్ని అందుకున్న కేకేఆర్
- రాజస్థాన్ జట్టుపై విజయం సాధించిన కేకేఆర్
- డ్రెస్సింగ్ రూమ్ లో అందరూ కన్నీళ్లు పెట్టుకున్నారన్న వరుణ్ చక్రవర్తి




ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస పరాజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఎట్టకేలకు గెలుపు బాట పట్టింది. నిన్న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో రింకూ సింగ్, అనుకూల్ రాయ్ అద్భుత ప్రదర్శనతో జట్టుకు ఈ సీజన్‌లో తొలి విజయాన్ని అందించారు. ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్‌లలో ఐదు ఓటములు, ఒక మ్యాచ్ రద్దు కావడంతో డీలా పడ్డ కేకేఆర్ క్యాంప్‌లో ఈ విజయం కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ గెలుపు ఎంతటి ప్రాముఖ్యమైనదో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మాటల్లో వ్యక్తమైంది. "ఈ రోజు మా డ్రెస్సింగ్ రూమ్‌లో నేను చూసినన్ని కన్నీళ్లు.. 2024లో మేము టైటిల్ గెలిచినప్పుడు కూడా చూడలేదు" అని అతడు వ్యాఖ్యానించడం జట్టుపై ఉన్న ఒత్తిడికి అద్దం పడుతోంది. ఈ మ్యాచ్‌లో కేవలం 14 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన వరుణ్ చక్రవర్తి తన మునుపటి ఫామ్‌ను

చాటుకోవడమే కాకుండా, కేకేఆర్ తరపున 100 వికెట్లు తీసిన మూడవ బౌలర్‌గా (సునీల్ నరైన్, రస్సెల్ తర్వాత) అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. అయితే, ఈ సీజన్ ఆరంభం నుంచి తాను తీవ్రమైన గాయాలతో ఇబ్బంది పడుతున్నట్లు వరుణ్ వెల్లడించాడు. సీజన్ ప్రారంభానికి ముందే ఎడమ చేతి రెండు వేళ్లు ఫ్రాక్చర్ అయ్యాయని, దానివల్ల ఫీల్డింగ్ చేయడం నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు బయట నుంచి వచ్చే తీవ్ర విమర్శల ప్రభావం తమపై పడకుండా కోచింగ్ స్టాఫ్ తమకు అండగా నిలిచారని వరుణ్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ ఒక్క విజయం తమలో నమ్మకాన్ని పెంచిందని, మెల్లగా జట్టు మళ్లీ గాడిలో పడుతుందని ధీమా వ్యక్తం చేశాడు.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776